RNI-TELTEL/2017/72695

29 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :206

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# గంగమ్మ ఒడికి గణనాథుడు



## ప్రశాంతంగా గణేశుల నిమజ్జనం

## హైదరాబాద్‌లో వైభవంగా శోభాయాత్ర

## బండ్లగూడలో రూ.1.25 కోట్లు.. బాలాపూర్‌లో రూ.27 లక్షలు పలికిన లడ్డూ

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): జయజయధ్వానాలు.. లయబద్ధనృత్యాలు.. భక్తి పారవశ్యం మధ్య గురువారం హైదరాబాద్‌లో గణనాయకుల శోభాయాత్ర.. నిమజ్జనోత్సవం అత్యంత కోలాహలంగా సాగాయి. పదకొండు రోజులపాటు పూజలందుకున్న గణపతి విగ్రహాలను హుస్సేన్‌సాగర్ సహా 100 చోట్ల ఏర్పాటు చేసిన కేంద్రాల్లో నిమజ్జనం చేశారు. ఉత్సవాలు మొదలైనప్పటి నుంచీ గురువారం సాయంత్రం వరకు లక్ష విగ్రహాల నిమజ్జనం పూర్తయింది. గురువారం ఉదయం 10 గంటల నుంచే విగ్రహాలు తరలిరావడంతో హుస్సేన్‌సాగర్ వద్ద కోలాహలం మొదలైంది. ఎన్టీఆర్‌మార్గ్, ట్యాంక్‌బండ్, పీవీ మార్గ్‌లోని కేంద్రాల వద్దకు గణనాథులు బారులు తీరారు. ఉదయం ఆరు గంటలకు ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర మొదలవగా, సుమారు అయిదున్నర గంటల ఊరేగింపు తర్వాత ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ వద్దకు చేరుకుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు నిమజ్జనం పూర్తయింది.







# వానాకాలం సాగు.. 12 లక్షల ఎకరాలు తగ్గింది

## వానాకాలం సాగు.. 12 లక్షల ఎకరాలు తగ్గింది

## ఈసారి కోటి 24 లక్షల ఎకరాల్లోనే సాగైన పంటలు

## నిరుడు కోటి 36 లక్షల ఎకరాల్లో సాగుచేసిన రైతులు

## పత్తితో పాటు మిగతా పంటలు తగ్గినయ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఈసారి వానాకాలం పంటలపై ప్రకృతి విపత్తులు ప్రభావం చూపడంతో నిరుడు కంటే 12 లక్షల ఎకరాలకు పైగా పంటల సాగు తగ్గింది. నిరుడు వానాకాలం పంటలన్నీ కలిపి కోటి 36 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ఈ యేడు కోటిన్నర లక్షల ఎకరాల టార్గెట్‌లో ఇప్పటి వరకు కోటి 24 లక్షల ఎకరాల్లోనే పంటలు వేశారు. వానాకాలం సాగు గడువు దాదాపు ముగిసింది. ఈ సీజన్‌లో జులైలో అధిక వర్షాలు, వరదలతో పంటలు ఆగం కాగా, ఆగస్టు నెలలో అసలు వర్షాలే లేక కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా అతివృష్టి,



అనావృష్టి కారణంగా వానాకాలం సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఫలితంగా సాగు గణనీయంగా తగ్గింది.

వివరాలు 2లో..

# ఎంఎస్ స్వామినాథన్ .. సేవలకు ఎన్నో అవార్డులు

## హరిత విప్లవ పితామహుడు .. ఎంఎస్ స్వామినాథన్ కన్నుమూత



## వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస

## వ్యవసాయరంగ అభివృద్ధికి విశేష కృషి

## రాష్ట్రపతి, ప్రధాని, ప్రముఖుల సంతాపం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ (98) వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో గురువారం ఉదయం 11.15 గంటలకు చెన్నైలోని తన ఇంట్లో తుదిశ్వాస విడిచారు. దేశంలో వ్యవసాయ అభివృద్ధి, అధిక దిగుబడిని ఇచ్చే వరి, గోధుమ విత్తనాల రూపకల్పనలో స్వామినాథన్ కీలక పాత్ర పోషించారు. బెంగాల్? కరువును చూసి చలించిన ఆయన తన పరిశోధనలతో దేశం ఆకలి తీర్చారు. విత్తనాల అభివృద్ధితో దిగుబడులు పెరిగి దేశంలో ఆకలి చావులు భారీగా తగ్గిపోయాయి. వ్యవసాయ రంగంలో ఆయన కృషికి రామన్ మెగసెసె అవార్డు, వరల్డ్ ఫుడ్ ప్రైజ్?, పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ తదితర ఎన్నో అవార్డులు దక్కాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల నుంచి 84 గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు.

వివరాలు 2లో..

# తెలంగాణపై మోదీ కక్షగట్టారు

## తెలంగాణపై మోదీ కక్షగట్టారు

## గవర్నర్లను అడ్డం పెట్టుకొని సీఎంలను ఇబ్బంది పెడుతున్నరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణపై ప్రధాని నరేంద్ర మోదీ కక్ష గట్టారని, తొమ్మిదిన్నరేండ్లుగా రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని, రాష్ట్ర ఏర్పాటును కించపరిచేలా పదే పదే మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. "బీజేపీకి తెలంగాణ ప్రజలతో ఆత్మబంధం లేదు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్? పార్టీ మోసపూరిత హామీలిస్తున్నది. కాంగ్రెస్?ను తెలంగాణ ప్రజలు నమ్మరు" అని అన్నారు. గవర్నర్ ?కోటాలో ఎమ్మెల్సీలుగా ఎస్టీ, బీసీ నాయకులను కేబినెట్ ?రికమండ్?చేస్తే గవర్నర్?తిరస్కరించారని, రాజ్యాంగబద్ధమైన సంప్రదాయాలను పాటించకుండా గవర్నర్? తిరస్కరించారని ఆమె దుయ్యబట్టారు. "రాజకీయ కారణాలతో గవర్నర్లను అడ్డం

వివరాలు 2లో..

# కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు



## కాంగ్రెస్‌లోకి మైనంపల్లి

## ఆయన కుమారుడు రోహిత్, వేముల వీరేశం, కుంభం అనిల్ కూడా చేరిక

## రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు

## మైనంపల్లి వ్యాఖ్యలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు రోహిత్, బీఆర్ఎసకు చెందిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వారికి పార్టీ

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
29 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in



# గంగమ్మ ఒడికి గణనాథుడు



మోజంజాహీ మార్కెట్ మీదుగా గురువారం సాయంత్రం ముందుకు సాగుతున్న గణేశుడి శోభాయాత్ర



హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనోత్సవాన్ని ఎన్టీఆర్ మార్గ్ నుంచి తిలకిస్తున్న జనం

- మొదటి పేజి తరువాయి

మహాగణపతి గంగ ఒడికి చేరే దృశ్యాన్ని వీక్షించేందుకు భక్తులు ఈ సారి పెద్దఎత్తున తరలివచ్చారు. శోభాయాత్రను మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, డీజీపీ అంజనీకుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. సాయంత్రానికి సాగర్ పరిసరాలతోపాటు నగరవ్యాప్తంగా ఉన్న వందకుపైగా నిమజ్జన కేంద్రాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగింది. 40 వేల మంది పోలీసులు, పలు ప్రత్యేక భద్రతా దళాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. రహదారులు, నిమజ్జన ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన 20 వేల సీసీ కెమెరాలను పోలీసులు కంట్రోలు రూము నుంచి వీక్షిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షించారు. మధ్యాహ్నం వరకు ఉక్కపోత, సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. 10 వేల మంది పారిశుద్ధ్య సిబ్బందిని జీహెచ్ఎంసీ నియమించింది. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు నిమజ్జన ఉత్సవాల్లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి పాల్గొని.. మొజంజాహీ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక నుంచి ప్రసంగించారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకుడు మీనన్, భాజపా ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బండ్లగూడ లడ్డూకు రూ.1.25 కోట్ల భారీ ధర**

బండ్లగూడజాగీర్,: హైదరాబాద్‌లోని వివిధ గణేశ్ మండపాల వద్ద నిర్వహించిన వేలంలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. గండిపేట మండలం బండ్లగూడ జాగీర్‌లోని కీర్తి రిచ్‌మండ్ గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌లోని మండపం వద్ద జరిగిన వేలంలో రికార్డు ధర పెట్టి లడ్డూను దక్కించుకున్నారు. పాటలో 'కమ్యూనిటీ గ్రూప్'కు చెందిన ఆర్వీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 150 మందికిపైగా దాతలు కలిసి రూ.1.25 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. గతేడాది ఇక్కడి లడ్డూకు రూ.60.83 లక్షలు పలికినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని మతాలు, ప్రాంతాలకు చెందిన దాతలతో కూడిన ట్రస్ట్ ద్వారా ఆరు సంవత్సరాలుగా గణనాథుని నిమజ్జనం సందర్భంగా నిధులు సమీకరిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. వేలం ద్వారా వచ్చిన డబ్బును దాతృత్వ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు 'ట్రస్ట్'కు చెందిన కార్డియాక్ సర్జన్ సునీల్ స్పైన్ తెలిపారు. మరోవైపు ఎప్పటిలాగా బాలాపూర్ గణేశ్ లడ్డూ భారీ ధర పలికింది. ఈ సారి దాసరి దయానంద్‌రెడ్డి రూ.27 లక్షలకు దక్కించుకున్నారు. గతేడాదితో పోల్చితే రూ.2.4 లక్షలు పెరిగింది.

# ఎంఎస్ స్వామినాథన్ .. సేవలకు ఎన్నో అవార్డులు

- మొదటి పేజి తరువాయి

ప్రెసిడెంట్? ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ, సీఎం కేసీఆర్? తదితరులు ఆయనకు నివాళులర్పించారు.

చెన్నై: ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు మన్కొంబు సాంబశివన్ స్వామినాథన్ (98) కన్నుమూశారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల కారణంగా గురువారం ఉదయం 11:15 గంటలకు చెన్నైలోని తన ఇంట్లో ఆయన తుదిశ్వాస విడిచారు. మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు స్వామినాథన్ విశేష కృషి చేశారు. అధిక దిగుబడిని ఇచ్చే వరి, గోధుమ వంటి విత్తనాల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్వామినాథన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర ప్రముఖులు సంతాపం తెలిపారు. "స్వామినాథన్ గొప్ప వారసత్వాన్ని అందించి వెళ్లారు. ఇది ఆకలి కేకలు లేని భవిష్యత్తు వైపు ప్రపంచాన్ని నడిపించేందుకు కాంతిరేఖగా మార్గదర్శనం చేస్తుంది" అని రాష్ట్రపతి ముర్ము అన్నారు. "స్వామినాథన్ గొప్ప సేవలు అందించారు. దేశంలో ఆహార భద్రతకు భరోసా ఇచ్చారు. ఆయన ఎప్పుడూ దేశం అభివృద్ధి చెందాలని తపించేవారు. ఆయన జీవితం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ) డైరెక్టర్ ఏకే సింగ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, మాజీ ప్రధాని హెచ్ డీ దేవెగౌడ, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, సీఎంలు స్వామినాథన్ మృతికి సంతాపం తెలిపారు.

**మెడికల్ నుంచి అగ్రికల్చర్ కు..**

స్వామినాథన్ 1925 ఆగస్టు 7న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ (తమిళనాడు)లోని కుంభకోణంలో జన్మించారు. ఆయన తండ్రి ఎంకే సాంబశివన్ (సర్జన్), తల్లి పార్వతి తంగమ్మాళ్. స్వామినాథన్ భార్య మీనా 2022లో మరణించారు. ఆయనకు ముగ్గురు బిడ్డలు సౌమ్య, మధుర, నిత్యారావ్ ఉన్నారు. సౌమ్య వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ లో చీఫ్ సైంటిస్ట్ గా పని చేశారు. మెట్రిక్యులేషన్ పూర్తయ్యాక స్వామినాథన్ తో మెడిసిన్ చేయించాలని అతని తల్లిదండ్రులు జువాలజీలో జాయిన్ చేయించారు. అయితే 1943లో బెంగాల్ లో వచ్చిన కరువును చూసి స్వామినాథన్ తన మనసు మార్చుకున్నా రు. వ్యవసాయ పరిశోధనల వైపు అడుగులు వేయాలని నిర్ణయించుకున్నారు. తిరువనంతపురంలోని మహారాజా కాలేజీలో జువాలజీ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత మద్రాస్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ సైన్స్ డిగ్రీ చేశారు. 1947లో ఢిల్లీకి వెళ్లి ఐఏఆర్ఐలో పీజీ చదివారు. సివిల్స్ కు ప్రిపేర్ అయి ఐపీఎస్ కు సెలెక్ట్ అయినప్పటికీ, జెనెటిక్స్ (జన్యు శాస్త్రం)లో యునెస్కో ఫెలోషిప్ రావడంతో రీసెర్చ్ కోసం నెదర్లాండ్స్ వెళ్లారు. అనంతరం 1950లో బ్రిటన్ కు వెళ్లి యూనివర్సిటీ ఆఫ్ కేమ్ బ్రిడ్జిలో పీహెచ్ డీ పూర్తి చేశారు. తర్వాత అమెరికాలో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ చేశారు.

**84 గౌరవ డాక్టరేట్లు..**

స్వామినాథన్ వ్యవసాయ రంగంలో ఎన్నో పరిశోధనలు చేశారు. ఆయన చేసిన సేవలకు ఎన్నో అవార్డులు వచ్చాయి. రామన్ మెగసెసె అవార్డు (1971), వరల్డ్ ఫుడ్ ప్రైజ్ (1987), శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు (1961), పద్మశ్రీ (1967), పద్మభూషణ్ (1972), పద్మవిభూషణ్ (1989) తదితర అవార్డులు దక్కాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల నుంచి ఆయన 84 గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు.

**ఎన్నో కీలక బాధ్యతలు..**

స్వామినాథన్ తన కెరీర్ లో ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు. 1961 నుంచి 1972 వరకు ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ గా పని చేశారు. 1972 నుంచి 79 వరకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ గా, కేంద్ర ప్రభుత్వ సెక్రటరీగా సేవలందించారు. 1979%--%80 మధ్య ప్రిన్సిపల్ సెక్రటరీగా, 1980%--%82 వరకు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ గా, 1982%--%88 వరకు ఫిలిప్పీన్స్ లోని ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ గా పని చేశారు. 2007 నుంచి 2013 వరకు రాజ్యసభ ఎంపీగా సేవలందించారు. వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారానికి 2004లో ఏర్పాటైన 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్'కు స్వామినాథన్ నేతృత్వం వహించారు. ఈ కమిషన్ చేసిన కీలక సిఫారసులను అమలు చేయాలని దేశంలో ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది.

**రేపు అంత్యక్రియలు**

ఎంఎస్ స్వామినాథన్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించనున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. దేశంలో ఆకలి నిర్మూలన, ఆహార భద్రత కోసం ఆయన 75 ఏండ్ల పాటు అవిశ్రాంత కృషి చేశారని కొనియాడారు. కాగా, స్వామినాథన్ అంత్యక్రియలను శనివారం నిర్వహించనున్నట్టు ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ వెల్లడించింది.

# వానాకాలం సాగు.. 12 లక్షల ఎకరాలు తగ్గింది

- మొదటి పేజి తరువాయి

**పడిపోయిన పత్తి..**

వానాకాలం సీజన్?లో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్రస్థానంలో ఉంటుంది. కానీ, ఈ సీజన్‌లో 65 లక్షల నుంచి 70 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయాలని వ్యవసాయ శాఖ టార్గెట్ గా పెట్టుకోగా.. 45.03 లక్షల ఎకరాల్లోనే సాగైంది. నిరుడు 49.96 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ఆ శాఖ టార్గెట్‌తో పోల్చుకుంటే దాదాపు 15 లక్షల నుంచి 20 లక్షల ఎకరాల భారీ తగ్గుదల నమోదైంది. గత రెండు మూడేండ్లతో పోల్చుకున్నా సాగు భారీగా పడిపోయింది. జూన్ లో లోటు వర్షపాతంతో పత్తి విత్తనాలు మొలకెత్తక పోగా, జులైలో అధిక వర్షాలతో మొలకెత్తిన పత్తి వరద ముంపునకు గురైంది. ఆగస్టులో నీటి ఎద్దడి ఎఫెక్ట్‌తో సాగైన పంట దెబ్బతిన్నది. దిగుబడిపై కూడా ప్రభావం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మిగతా పంటలూ అంతంతే..**

ఈ సీజన్‌లో మక్కలు 5.43 లక్షల ఎకరాలకే పరిమితమయ్యాయి. మక్కలు కాత పూత టైమ్ లో వర్షాలు పడగా, పంట ఎదగక దిగుబడి మెరుగ్గా లేదని రైతులు వాపోతున్నరు. జొన్న కేవలం 30 వేల 999 ఎకరాలకే పరిమితమైంది. కంది 4.73 లక్షల ఎకరాలు, పెసలు 55 వేలు, మినుములు 20 వేలు, ఉలువలు 241 ఎకరాల్లోనే సాగయ్యాయి. వేరు శనగ కేవలం 15 వేల ఎకరాలు, నువ్వులు 289, పొద్దు తిరుగుడు 17 వేలు, ఆముదం 3 వేల 906 ఎకరాల్లో మాత్రమే వేశారు. సోయా మాత్రం కొంత మెరుగ్గా ఈయేడు 4.67 లక్షల ఎకరాల్లో సాగైంది.

**వరి పెరిగినా తప్పని వర్రీ..**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ వానాకాలంలో 65 లక్షల 873 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. లేటుగా వర్షాలు పడడంతో గత్యంతరం లేక రైతులంతా వరి సాగుకు మొగ్గు చూపారు. జులైలో కురిసిన వర్షాలతో రైతులు పెద్దఎత్తున వరినాట్లు వేశారు. నిరుడు 64.54 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా.. ఈ యేడు అదనంగా 50 వేల ఎకరాలకు పైగా నాట్లు పడ్డాయి. సీజన్ వెనక్కి కావడంతో చీడ పీడలు ఆశించడం పెరిగింది. మొన్నటి వరకు వర్షాలు లేక, నీరు సరిగా అందక పంట ఆశించినంతగా ఎదగలేదని రైతులు అంటున్నారు. సాగైన పంటకు నీళ్లు పారించడానికి నానా కష్టాలు పడుతున్నామని, దిగుబడి ఎంత వస్తదోనని ఆందోళనలో ఉన్నామని రైతులు పేర్కొంటున్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు

- మొదటి పేజి తరువాయి

కండువా కప్పి ఆహ్వానించారు. ఇటీవల కాంగ్రెసను వీడి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎసలో చేరిన అనిల్ కుమార్ రెడ్డి తిరిగి సొంతగూటికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, నేతలు చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, చల్లా వంశీచంద్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అనంతరం మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెసకు సానుకూల పవనాలు వీస్తున్నాయని, పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తాను ఎక్కువ మాట్లాడబోనని, భవిష్యత్తులో మాట్లాడేది చాలా ఉందన్నారు. తనకు, తన కుమారుడికి టికెట్లపై స్పందిస్తూ సర్వే నివేదికల ఆధారంగా అధిష్ఠానం టికెట్లు నిర్ణయిస్తుందన్నారు. సర్వే నివేదికల ప్రకారం తాము అభ్యర్థులం కాబోతున్నామని స్పష్టం చేశారు. మైనంపల్లి మొదటి నుంచి తనకు, తన కుమారుడికి రెండు టికెట్లు ఇవ్వాలని పట్టుపట్టిన విషయం తెలిసిందే. అది బీఆర్ఎసలో కుదరకపోవడంతో తనకు ఇచ్చిన మల్కాజిగిరి టికెట్‌ను సైతం త్యజించి ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మైనంపల్లితో పాటు మేడ్చల్‌కు చెందిన నక్కా ప్రభాకర్‌గౌడ్, కపిల్‌రాజ్, ప్రేమ్‌కుమార్, రాజ్‌జితేందర్‌నాథ్ తదితరులు కాంగ్రెసలో చేరారు. అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసలో తిరిగి చేరడం సంతోషంగా ఉందన్నారు.

## తెలంగాణపై మోదీ కక్షగట్టారు

- మొదటి పేజి తరువాయి

పెట్టుకొని ఇబ్బందులకు గురిచేయడం తగదు. గవర్నర్లను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రులను ఇబ్బంది పెడతున్నరు. ఈ చర్యలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం" అని పేర్కొన్నారు.

## తొలి ప్రధాని నెహ్రూ కాదు.. నేతాజీ సుభాష్ చంద్రబోస్: బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే బసన్ గౌడ పాటిల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కాదని, సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. కర్ణాటకలో నిర్వహించిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... మన దేశానికి నెహ్రూ తొలి ప్రధాని కాదని, సుభాష్ చంద్రబోస్ ప్రథమ ప్రధాని అన్నారు. నేతాజీ బ్రిటిష్ వారికి భయం రుచిచూపించడం వల్ల వాళ్లు దేశాన్ని విడిచి వెళ్లిపోయారన్నారు. భారతీయులు చేసే నిరాహార దీక్షల వల్ల లేదా సత్యం, ధర్మం అంటూ ఒక చెంపపై దెబ్బ కొడితే మరో చెంప చూపించడం వల్ల కానీ స్వాతంత్ర్యం రాలేదన్నారు.
నేతాజీ వంటి వారు బ్రిటిషర్లను భయపెట్టడం వల్లే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ విషయాన్ని అంబేద్కర్ కూడా తాను రాసిన ఓ పుస్తకంలో పేర్కొన్నారన్నారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత బ్రిటిష్ వాళ్లు భారత్‌ను వదిలి వెళ్లారన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించినట్లు చెప్పారన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం ప్రకటించారని, ఆయా ప్రాంతాల వారికి సొంత కరెన్సీ, జెండా, జాతీయ గీతం ఉండేవన్నారు. అప్పటికి దేశ ప్రధాని ఆజాద్ హింద్ ఫౌజ్‌ను నడిపిస్తోన్న నేతాజీ అన్నారు. అందుకే మన తొలి ప్రధాని నెహ్రూ కాదన్నారు.

## ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టిన చంద్రబాబు స్నేహితులు...

**స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్**

**జీర్ణించుకోలేకపోతున్న స్నేహితులు**

**మా స్నేహం మీద ఒట్టు... చంద్రబాబు తప్పు చేయరని నినాదాలు**

**చిత్తూరు జిల్లా చంద్రగిరిలో రిలే నిరాహార దీక్షలు**

టీడీపీ అధినేత చంద్రబాబును స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్ట్ చేయడం పట్ల ఆయన స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. చంద్రబాబు ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి పాల్పడే వ్యక్తి కాదని, ఆయన ఎలాంటివాడో తమకు తెలుసని స్నేహితులు స్పష్టం చేశారు.
చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ చిత్తూరు జిల్లా చంద్రగిరిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలో చంద్రబాబు చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు. మా స్నేహంపై ఒట్టు... చంద్రబాబు తప్పు చేయరు అంటూ నినదించారు. ప్లకార్డులతో తమ మిత్రుడికి సంఘీభావం ప్రకటించారు.
నీచ రాజకీయాలకు చంద్రబాబు ఎప్పుడూ దూరమేనని, ఆయనకు కుట్రలు, కుతంత్రాలు తెలియవని వారు పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తేనే ఫలితం ఉంటుందని నమ్మే వ్యక్తి చంద్రబాబు అని, సీఎం జగన్ కక్ష సాధింపు వల్లే ఆయన జైలుపాలయ్యారని స్నేహితులు వ్యాఖ్యానించారు.

## గొల్ల బాబూరావుకు ఎదురుగాలి పాయకరావుపేటలో ఎమ్మెల్యేకు సీన్ రివర్స్



**శుభ తెలంగాణ :**అనకాపల్లి జిల్లాలో పాయకరావుపేట నియోజకవర్గానికి చాలా ప్రాధాన్యత ఉంది. ఎస్సీ రిజర్వుడైన ఈ స్థానం నుంచి వైసీపీ తరపున గొల్ల బాబూరావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఈ సారి అంతర్గతంతో వైసీపీ కేడర్ తో బాబూరావుకు పొసగడం లేదు. అటు హైకమాండ్ కూడా బాబూరావును మార్చే యోచ,నలో ఉండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో బాబూరావు ఉన్నారు. తాను పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయం కావడంతో.. మరో కొత్త అభ్యర్థికి మద్దతు ఇచ్చి గెలిచిన తర్వాత ఏదైనా నామినేటెడ్ పదవి తీసుకునే యోచనలో బాబూరావు ఉన్నట్లు తెలుస్తోంది.

అటు టీడీపీ నుంచి బలమైన అభ్యర్థి దిగుతారనే సమాచారంతో వైఎస్ఆర్ సీపీ కూడా బలమైన అభ్యర్థిని దింపే యోచనలో ఉంది. అందుకోసం ఇప్పటికే నియోజకవర్గంలో ఒక కార్పొరేషన్ చైర్ పర్సన్ అయినటువంటి మహిళా నేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## పేటలో గొల్లబాబూరావు పంచాయితీ



**శుభ తెలంగాణ :**అనకాపల్లి జిల్లాలో పాయకరావుపేట నియోజకవర్గానికి చాలా ప్రాధాన్యత ఉంది. ఎస్సీ రిజర్వుడైన ఈ స్థానం నుంచి వైసీపీ తరపున గొల్ల బాబూరావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఈ సారి అంతర్గతంతో వైసీపీ కేడర్ తో బాబూరావుకు పొసగడం లేదు. అటు హైకమాండ్ కూడా బాబూరావును మార్చే యోచ,నలో ఉండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో బాబూరావు ఉన్నారు. తాను పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయం కావడంతో.. మరో కొత్త అభ్యర్థికి మద్దతు ఇచ్చి గెలిచిన తర్వాత ఏదైనా నామినేటెడ్ పదవి తీసుకునే యోచనలో బాబూరావు ఉన్నట్లు తెలుస్తోంది.

అటు టీడీపీ నుంచి బలమైన అభ్యర్థి దిగుతారనే సమాచారంతో వైఎస్ఆర్ సీపీ కూడా బలమైన అభ్యర్థిని దింపే యోచనలో ఉంది. అందుకోసం ఇప్పటికే నియోజకవర్గంలో ఒక కార్పొరేషన్ చైర్ పర్సన్ అయినటువంటి మహిళా నేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## చెర్వులను సందర్శించిన సిపి చౌహాన్.



**కాప్రా, సెప్టెంబర్ 28,(శుభ తెలంగాణ)**రాచకొండ కమిషనరేట్ పరిధిలో గణ నాథుల ప్రతిమల నిమజ్జనాలు సజావుగా సాగుతున్నాయని సిపి డిఎస్ చౌహాన్ అన్నారు. కాప్రా చెరువు ను సందర్శించిన అయన హుక్ సిస్టమ్ క్రేన్ లను పరిశీలించారు.రెండు రోజులుగా స్వయంగా చెరువులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గణనాథులను నిమజ్జనం చేసే సమయంలో మనిషి సహాయం లేకుండా హుక్ సిస్టమ్ క్రేన్ లు ఉపయోగపడుతున్నయన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని ఎప్పటికప్పుడు సి సి టివి లను ఏర్పాటు చేసి పరిశీలిస్తున్నమన్నారు. చివరి రోజు కావడంతో భక్తులు గణపతి ప్రతిమలను నిమజ్జనం చేసేందుకు చెరువల వద్దకు చేరుకుంటున్నారు.కాప్రా చెరువు వద్ద మూడు హుక్ సిస్టమ్ క్రేన్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# దళిత బంధు పథకం అమలులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి: సిపిఎం డిమాండ్



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలో గురువారం రోజున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంది స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఎం నిరసన దీక్షకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ/ మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామ సభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తమ పార్టీ కార్యకర్తలకు కేటాయించుకోవడం సిగ్గుచేటని వెంటనే గ్రామ సభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు పైగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను టిఆర్ఎస్ కార్యకర్తల పథకాలుగా మారుస్తున్నారని గత ప్రభుత్వాలు నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రజలందరి సమక్షంలో రాజకీయాలకతీతంగా గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించే వారని కానీ నేటి ప్రభుత్వం ఆ పథకాలను తమ పార్టీ కోసం కేటాయించిన పథకాలుగా మార్చుకుంటున్నారని వెంటనే ఈ విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు

అనేక గ్రామాల్లో రాజకీయ వలసలను ప్రోత్సహిస్తున్నారని ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంగనామాలు పెడుతున్నారని టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు రాజకీయ వలసలను ప్రోత్సహిస్తున్న తమ పార్టీ నాయకుల విధానాలను వ్యతిరేకించాలని కోరారు మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కోసం సుమారు 5వేల పైగా లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని దళిత బంధు, గృహలక్ష్మి పథకం,బీసీ/మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక విషయంలో టిఆర్ఎస్ నాయకులు ఎవరికి కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు బీసీలకు మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కింద ఇస్తామని పదేపదే చెబుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు నెలల నుంచి ఊరించడం తప్ప బీసీలకు,మైనార్టీలకు ఒక్కరికి అంటే ఒక్కరికి లక్ష రూపాయల రుణాలు అందించిన పరిస్థితి లేదని దీనికి ఎప్పుడు ఇస్తారు?? బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపును గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకపోతే గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమానికి సిపిఎం వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి, కర్ణ కంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి, కల్కూరి ముత్యాలు, సిపిఎం నాయకులు వివిధ శాఖల కార్యదర్శులు దయ్యాల సత్య రాములు,పల్సం లింగం,దొడ్డి బిక్షపతి, దండెం నర్సిరెడ్డి, రాధారపు మల్లేశం, చేగురి నగేష్, మారబోయిన నరసింహ, కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, సుర్కంటి రామచంద్రా రెడ్డి, చేగురి నరసింహ,వేముల లక్ష్మయ్య, పిట్టల అంజయ్య, మంగ బాలయ్య,చెరుకు జంగయ్య,ఉండ్రాటి పాపయ్య, బొడ్డు రాములు, దొడ్డి యాదగిరి, కల్కూరి రాంచందర్, కందుల బాలయ్య, ముంత స్వామి, తదితరులు పాల్గొన్నారు

## చిన్నపాటి వర్షానికే నీట మునిగిన ఇళ్ళు.













**నాగారం, సెప్టెంబర్ 28, (శుభ తెలంగాణ)**గ్రేటర్ హైదరాబాద్ లో భారీ వర్షాలు పడితే రోడ్లు జలమయమౌతాయి,డ్రైనేజీలు పొంగి పొర్లుతూ రోడ్ల పైకి వచ్చి రాక పోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇదంతా మనం వర్షాలు పడినప్పుడు చూస్తుంటాం,వింటుంటాం కానీ ఇక్కడ మాత్రం స్పెషల్ ఇళ్ళలోకి నీరు చేరుతుంది, కాలనీలు చెరువులుగా మారుతాయి ఇక్కడ నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారు.నాగారం మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో నివసిస్తున్న ప్రజల ఆవేదన అంతా ఇంతా కాదు వీరి గోడును కూడా పాలక వర్గం పట్టించుకోదు.మున్సిపల్ అధికారులు కన్నెత్తి కూడా చూడరు. బుధవారం కురిసిన వర్షానికి చెరువులు,కుంటల్లోకి చేరాల్సిన నీరు కాలనీ లోని ఇళ్ళలోకి చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు నిద్ర మత్తులో ఉన్నారు.కనీసం వార్డు కౌన్సిలర్ కూడా అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదు. నాగారం పాలక వర్గం మనకెందుకులే అనుకున్నట్టుంది.అందుకే కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అటు వైపు చూసిన పాపాన పోలేదు. కాలనీ పక్కనే ఉన్న మోడీ భవనాల నుండి కూడా నీరు వచ్చి చేరుతుండటంతో కాలనీ ప్రజలు తమ గోడు శుభ తెలంగాణ తెలుగు దిన పత్రిక తో చెప్పుకున్నారు.ఎన్నికల సమయంలోనే నాయకులు తమ వద్దకు వస్తారు ఓట్లు అడుగుతారు.ఇలాంటి సమయంలో ఎవరూ రావడం లేదంటూ తమ గోడును వెళ్ళబుచ్చుకుంటున్నరు.ఇప్పటికైనా నాగారం పాలక వర్గం 6 వ వార్డు వైపు దృష్టి సారించాలని కోరుతున్నారు కాలనీ ప్రజలు.



## ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక యాదాద్రి జిల్లా కో కన్వీనర్ గా బండారు నరసింహారెడ్డి నియామకం



**వలిగొండ శుభ తెలంగాణ :**ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం సూర్యాపేటలో జరిగింది ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కోకన్వీనర్ గా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన బండారు నరసింహారెడ్డిని నియమించడం జరిగింది

ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీలకు అతీతంగా ప్రజలను చైతన్యం చేయుట కొరకు కృషి చేస్తానని అన్నారు ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలలో జరిగే లంచగొండితనం అవినీతికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తానని సమాచార హక్కు చట్టం ప్రజలకు అందుబాటులో తేవడానికి కృషి చేస్తానని రాజ్యాంగంలోని హక్కులను బాధ్యతలను ప్రజలకు తెలియపరుస్తూ మొత్తం జిల్లాలోని మండలాల్లో గ్రామాల్లో కమిటీలు వేయడానికి కృషి చేస్తానని అన్నారు

## గణపతి లడ్డును దక్కించుకున్న భవాని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని హ్యాండ్లూమ్ మార్కెట్ లోని సిఎస్ సి మార్కెట్ నందు గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన గణపతి ఉత్సవాలు గురువారంతో ఉత్సాహంగా ముగిశాయి. ఈ సందర్భంగా గణపతి లడ్డు వేలం వేయగా భవాని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం బద్దంలింగారెడ్డి దివ్య దంపతులు, బద్దం శివశంకర్ వర ప్రసాద్ రెడ్డి లాస్య దంపతులు 81 వేల రూపాయలకు లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు. గణపతి శాలువను గోశిక కరుణాకర్ సుమతి దంపతులు పొందారు. అనంతరం కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో కోలాటాలతో, భజనలతో గణనాథుడు నిమజ్జనయాత్రను కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంపత్ రజిత, యాదగిరి ధనలక్ష్మి, గోలి యాదగిరి పద్మ, గోశిక పాండు శాంతి, కమిటీ సభ్యులు ,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం

- ప్రభుత్వ వైద్యాన్ని మరింత చేరువ చేసే ప్రయత్నం ఇది
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గారు
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వీడియోకాన్ఫరెన్స్



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచనల్లోంచి పుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో అద్భుతమైనదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఈ నెల 30 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మంత్రి విడదల రజిని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువే చేసే వీలు ఏర్పడిందని చెప్పారు. బాధ్యతగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం అందరిపైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ జె.నివాస్ గారు,ఆరోగ్యశ్రీ సీఈవో హరీంద్రప్రసాద్ డీహెచ్ రామిరెడ్డి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

## సంక్షేమ రథ సారథి జగన్ మోహన్ రెడ్డి: బాచిన కృష్ణ చైతన్య



**శుభ తెలంగాణ :**రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రథసారధిగా నిలిచారని, నవరత్నాలు ద్వారా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అద్దంకి వైసీపీ ఇంఛార్జి బచిన కృష్ణ చైతన్య అన్నారు.

అద్దంకి మండలం ,మనికేశ్వరం గ్రామంలో 2వ రోజు గడప గడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనీ సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం 4 సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,ఎంపీపీ,జెడ్పీ టి సి,మండల కన్వీనర్,అధికారులు,సచివాలయం కన్వీనర్,గృహ సారథులు , సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్త సాయి సన్నిధిలో ఘనంగా షిరిడి సాయిబాబా 188వ పుట్టినరోజు వేడుకలు,

**ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపల్ కమిషనర్ గోవిందరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆవుల భాస్కర్**



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట సుబ్బయ్య తోటలో శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జై జై సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ఈరోజు గురువారం పూర్వాభాద్ర నక్షత్రం పౌర్ణమి మరి షిరిడి సాయిబాబా వారి 188వ పుట్టినరోజు సందర్భంగా దత్త సాయి సన్నిధిలో ప్రత్యేక పూజ అభిషేక పూజా కార్యక్రమాలు జరిగి ఉన్నాయి ఉదయాన్నే ఏడు గంటలకు అభిషేకం ఎనిమిది గంటలకు షిరిడి సాయికి సహస్రనామార్చన కార్యక్రమం జరిగింది, అనంతరం, బాబా గారి సమక్షంలో కేకు కటింగ్ సమర్పణ పూజ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపల్ కమిషనర్ గోవిందరావు దంపతులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆవుల భాస్కర్ , హాజరై బాబా గారి కేకును కట్ చేసి బాబా గారికి ఓంకార హారతి స్వస్తిక్ హారతి కర్పూర హారతి సమర్పించి ఉన్నారు, భక్తులు మహిళా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా గారి స్తోత్ర పారాయణ బాబా గారికి ప్రదక్షిణలు సాయి చాలీసా పారాయణ సాయి మంత్ర పారాయణ చేసినారు, అనంతరం 500 మంద

## ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్న ఎస్సై పులి.రాజేష్

**శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా కంభం మండలంలో పేకాట శిబిరం పోలీసులు దాడి చేశారు.మండల స్థానిక ఎస్సై పులి.రాజేష్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి ఎర్రబాలెం గ్రామంలో దాడులు నిర్వహించగా ఎనిమిది మంది పేకాట జూదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అదుపులోకి తీసుకున్న జూదారులను విచారించి వారి వద్ద నుండి దాదాపు రూ.ఎం 24,600 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పులి.రాజేష్ తెలిపారు.

## ఆధునిక భారతం ఆకలి తీర్చిన మహానుభావుడు ఎంఎస్ స్వామినాథన్: ప్రత్తిపాటి

**స్వామినాథన్, ఎర్నేని నాగేంద్రనాథ్ మృతిపట్ల ప్రత్తిపాటి సంతాపం**



**చిలకలూరిపేట శుభ తెలంగాణ ::**భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్, రాష్ట్ర రైతు సమాఖ్య అధ్యక్షుడు ఎర్నేని నాగేంద్రనాథ్ బాబు మృతిపట్ల మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు సంతాపం తెలిపారు. వ్యవసాయ రంగానికి ఎంఎస్ స్వామినాథన్, నాగేంద్రనాథ్ బాబు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆధునిక భారతం ఆకలి తీర్చిన మహానుభావుడు ఎంఎస్ స్వామినాథన్ అని కీర్తించారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచడంలో స్వామినాథన్ విశేష కృషి చేశారన్నారు. రైతు సంఘం నేత ఎర్నేని నాగేంద్రనాథ్ బాబు కౌలు రైతుల కోసం అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. ఇవాళ కౌలు రైతుల గురించి ప్రభుత్వాలు మాట్లాడుతున్నాయంటే కౌలు రైతుల సమస్యలు దిల్లీ వరకు తీసుకెళ్లిన రైతు నేతల్లో నాగేంద్రనాథ్ బాబు ఒకరని పేర్కొన్నారు. స్వామినాథన్ తన నివేదికలో కౌలు రైతుల సమస్యలపై అనేక చోట్ల ప్రస్తావన చేశారని అన్నారు. ఈ నివేదిక తయారు చేసేటపుడు ఏపీలో కౌలు రైతులకు సంబంధించి, వరి సాగు గిట్టుబాటు కాక, రాబడి కౌలుకే సరిపోతున్న వైనాన్ని స్వామినాథన్‌కు చెప్పిన వారిలో నాగేంద్రనాథ్ బాబు ఒకరని తెలిపారు. ఆయన రైతు సంఘాల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నపుడు అనేక సార్లు దిల్లీకి వెళ్లి రైతులు, కౌలు రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి నివేదించారని అన్నారు.

## అర్ధరాత్రి అరెస్టులు తప్ప జగన్ రాష్ట్రానికి చేసిందేమిటి?: ప్రత్తిపాటి




**జగన్ ప్రభుత్వానికి ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడింది: ప్రత్తిపాటి**

**చిలకలూరిపేటలో 16వ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట శుభ తెలంగాణ ::**అర్ధరాత్రి అరెస్టులు తప్ప సీఎం జగన్ రాష్ట్రానికి చేసిందేమీ లేదని.. ఆయన ప్రభుత్వానికి ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడిందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. వ్యవస్థలను ప్రభావితం చేసి దొంగ కేసులు పెట్టడం, అర్ధరాత్రి అరెస్టులు చేయడం తప్ప నైపుణ్యాభివృద్ధి కేసులో నగదు ఎక్కడికైనా బదిలీ అయినట్లు ఇప్పటికీ కూడా చూపించలేకపోయారని ధ్వజమెత్తారు. పైగా ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్న రీతిలో లక్షల కోట్ల అవినీతి చక్రవర్తి అయినా జగన్ చంద్రబాబు వేధించాలని చూస్తున్నారని.. అది ఎప్పటికీ సాధ్యం కాదని జగన్ ఎంత త్వరగా తెలుసుకుంటే రాష్ట్రానికి, ఆ సైకో మేధావి వర్గానికి అంత మంచిదని సూచించారు. ఏ తప్పు చేయకపోయినా ఏ కేసు అయినా పెట్టొచ్చని జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేశారని అన్నారు. రాజధాని అమరావతిలో ఏ తప్పు చేయకపోయినా తనపై కేసులు పెట్టినట్లు ఆయన తెలిపారు. కానీ ఇది ఇక్కడితోనే అయిపోదు. అయిపోతుందని అనుకున్న పొరపాటే. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చ అంటని నేతనే ఇంత ఇబ్బంది పెడుతుంటే... రాష్ట్రాన్ని అందినకాడికి దోచుకుంటున్న ఈ బ్లూ గ్యాంగ్ పరిస్థితి 6 నెలల తర్వాత ఎలా ఉంటుందో ఊహించుకోవాలని హెచ్చరించారు. కనీస వృత్తి నిబద్ధత మరిచి ఫక్తు వైకాపా కార్యకర్తలా పనిచేస్తున్న సీఐడీ అధిపతిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆయన ఒక్కడే కాదు.. పరిధులు దాటి తాడేపల్లి సేవలో తరిస్తున్న ప్రతిఒక్క అధికారి గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వం ఉండే మరో 6 నెలలే తర్వాత వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని.. అప్పుడు వాళ్లంతా ఇంతకు ఇంత మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేటలో తెదేపా ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 16వ రోజు కొనసాగాయి. నాదెండ్ల మండల తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. తెదేపా దీక్షలకు న్యాయవాదులు, వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. తెదేపా నాయకులతో కలిసి నల్ల బెలూన్లు ఎగురవేసి ప్రత్తిపాటి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసలు ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు 18 రోజుల నుండి జైల్లో ఉన్నారని..ఇంకా ఎన్ని రోజులు పడుతుందోనని.. ఇలా అయితే రేపటి రోజున ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి ఏ ప్రభుత్వమైనా జైల్లో పడేయొచ్చని అన్నారు. 45 ఏళ్ల రాజకీయాల్లో ఉన్న ఆయన గురించి చెప్పేది ఒకటే.. బాబు తప్పు చేయరని.. ఇక్కడ ఎలాంటి అవినీతి లేదని.. కేవలం జగన్ పైశాచికానందం కోసమే జైలులో నిర్బంధించారని మండిపడ్డారు. యువగళం పాదయాత్రను తాత్కాలికంగా కొన్ని రోజులు వాయిదా వేస్తున్నామని.. తర్వాత ఎక్కడ ఆగిందో అక్కడి నుంచే యువగళం పాదయాత్రను లోకేశ్ ప్రారంభిస్తారని.. రాబోతున్న సునామీని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే అనుకుంటున్నామని పేర్కొన్నారు. ఏ పాదయాత్రకు వస్తున్న విశేష ప్రజాదరణను చూసి తట్టుకోలేక, ఓర్చుకోలేక, టీమ్ బ్లూ ఇంత దిగజారుడు కుట్రలకు పాల్పడుతున్నారో అదే బ్లూ టీమ్‌కు చెబుతున్నామని ఆయన హెచ్చరించారు. వైకాపా నేతలందరి ఇళ్లల్లో కౌంట్‌డౌన్ పెట్టుకోవాలని.. రాష్ట్రంలో వైకాపా పనైపోయిందని అన్నారు.ఈ దీక్షలో నియోజవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారు, నెల్లూరి హరిబాబు గారు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తాం



**సిర్గాపూర్, శుభ తెలంగాణ :**అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేస్తామని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన సిర్గాపూర్ రైతు వేదిక లో వివిధ గ్రామాలకు చెందిన 247 మంది లబ్ధిదారులకు మంజూరైన గృహలక్ష్మి పథకం పత్రలను అందచేసిన ఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడతగా సిర్గాపూర్ మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి 247 మంది గృహలక్ష్మి పథకం పత్రాలను లబ్ధిదారులకు అందిచం అన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎవరు నిరాశ్రయులుగా ఉండకుండా అందరికీ గూడు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మిపథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామాలలో దశలవారీగా ఈ పథకంలో ఎంపిక చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. మొదటగా పునాది (బేస్ మెంట్)దశలో లక్ష, మరో లక్ష రూపాయలు గోడలు కట్టిన తర్వాత, మూడో దఫా స్లాబ్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు మొత్తం మూడు లక్షల రూపాయలు ప్రభుత్వ అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోసిర్గాపూర్ మండలం ఎంపీపీ మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ పాటిల్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కృష్ణమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదవరావు పాటిల్,ఎంపిడివో సుజాత,సంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు అరుణ్ రాజు,వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు, గ్రామ అనుబంధ సంస్థ సంఘాలు, గ్రామ వార్డు మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు,

## గుర్రం జాషువా కు ఘన నివాళి.

అడపా రవికుమార్



**చిలకలూరిపేట:శుభ తెలంగాణ :**పట్టణ ములోని గ్రంథాలయం సెంటర్లో ఉన్నటువంటి గుర్రం జాషువా విగ్రహానికి వారి జయంతిని పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో పూలదండలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సామాజిక సమస్త వేదిక జిల్లా అధ్యక్షుడు అడపా రవిబాబు రెండు జిల్లాల సమన్వయకర్త శ్యామ్మోహన్ రావు,రాము, ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షు బి.శ్రీను నాయక్,జాతీయ బి.సి సంక్షేమ సంఘం నాయకులు వెంకట బుల్లోడు, ఎమ్మార్పీఎస్ నాయకులు చుండూరి ఆనంద్ బాబు ,ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి , సుధాకర్, నాగార్జున, ఉపాధ్యాయులు సుబ్బారావు, అజయ్ , తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల పేకాట జూదరులు అరెస్ట్

**గిద్దలూరు శుభ తెలంగాణ :-**ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజక వర్గంలో గురువారం పలు చోట్ల పేకాట జూదరులను స్థానిక ఎస్సై లు అదుపులోకి తీసుకున్నారు.బేస్తవారిపేట మండలం జగ్గంబొట్ల కృష్ణాపురం గ్రామ శివార్లలో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో బేస్తవారిపేట మండల ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 6 మంది పేకాట జూదారులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 16.480 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.అలానే కొమరోలు మండలం నల్లగుంట్ల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరంపై స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో దాడులు జరుపగా దాదాపు పది మంది వరకు జూదారులు పరారు అయినట్లు ఎస్సై తెలిపారు.నలుగురిని అదుపులో తీసుకొని విచారించి వారి వద్ద నుండి దాదాపు రూ.ఎం 2000 స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై ఆరా తీసిన లోక్ సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ్..



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట జాతీయ రహదారిపై గత శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గురించి లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరుస రోడ్డు ప్రమాదాల గురించి తెలుసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు చిలకలూరిపేట జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ తో మాట్లాడి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానని డాక్టర్ జెపి తెలిపారని పార్టీ నాయకులు మరియు టెన్ ఫార్ములా సాధన కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ గారు తెలియజేశారు.

# అర్హత కల్గిన ప్రతి పాస్టర్ కి గౌరవ వేతనం అందించాలి

- రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ తో డివైన్ పాస్టర్ సభ్యులు



**గిద్దలూరు శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా గిద్దలూరు లో ఆంధ్ర రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ మేడిధి జాన్సన్, ప్రకాశం జిల్లా క్రిష్టియన్ మైనార్టీ అధ్యక్షులు గోనా రంజిత్ కుమార్ లను స్థానిక డివైన్ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివైన్ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు గిద్దలూరు లో క్రైస్తవులకు ప్రత్యేక స్మశాన స్థలాన్ని అలానే అర్హత కల్గిన పాస్టర్స్ అందరికీ గౌరవ వేతనం మంజూరు చేయాలని మేడిధి జాన్సన్, గోనా రంజిత్ కుమార్ లను కోరడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఈ జి.డి.పి.ఎ ప్రెసిడెంట్ పాస్టర్ ఎపఫ్రా రావు, సెక్రటరీ ఆర్.ఎం యేసురత్నం, జాయింట్ సెక్రటరీ పాస్టర్ జగన్ పాల్, ట్రెజరర్ జె.యస్. రంజిత్ కుమార్, సలహాదారులు పి. జెకర్యా బాబులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# సాగనిస్తే పాదయాత్ర.. లేకుంటే దండయాత్ర

- కళ్ళకు గంతలు కట్టుకొని చేతికి సంకెళ్ళు వేసుకొని నిరసన తెలిపిన టీడీపీ శ్రేణులు
- చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ నిరసన



**గిద్దలూరు శుభ తెలంగాణ :**రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వైసీపీ పాలకులకు నూకలు చెల్లాయని అంటూ గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి జగన్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత అరెస్ట్ ను ఖండిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని, చేతికి సంకెళ్ళు వేసుకొని గిద్దలూరులో 16వ రోజు రిలే నిరాహార దీక్షలు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనసాగించారు. వారికీ సంఘీభావంగా టీడీపీ ఇంచార్జ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు ని ప్రజల నుండి దూరం చేసే కుట్రలో భాగంగానే అక్రమ కేసులలో ఇరికించారని రాష్ట్రంలో యువగళం పాదయాత్ర రేపటి నుండి పునః ప్రారంభం అవుతుందని వైసీపీ ఎన్ని కుట్రలు పన్నిన పాదయాత్రను అడ్డుకోలేరని సాగనిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్ర అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, గిద్దలూరు మండల జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, కొమ్మునూరు సర్పంచ్ కర్ణాటి రామసుబ్బారెడ్డి, కుసుమాల మహానంది యాదవ్, పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, షేక్ మదార్ వలి, ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, తెలుగుయువత పార్లమెంట్ కార్యదర్శి సుండీ వెంకట రమణ, ఉలాపు బాల చెన్నయ్య, మండ్ల శ్రీను, వేములపాటి చంటి, పిడతల రవి, చిలకల రమణ, వడ్లమాని సుబ్బారాయుడు, పిడతల రవి, దూదేకుల నాయబ్ ఖాజా, మండ్ల రంగనాయకులు, బత్తుల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ముహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శనీయం

- మిలాద్‌ఉన్ నబీ శుభాకాంక్షలు
- విద్యార్థులకు పండ్లు కాయలు బిస్కెట్లు పంపిణీ




**ఒంగోలు శుభ తెలంగాణ ::**మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబాద్ ఆధ్వర్యంలో ఒంగోలు భాగ్యనగర్ లోని బదిరీల పాఠశాల నందు విద్యార్థులకు పండ్లు కాయలు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ సోదర భావం ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుంది తోటి వారికి విశ్వాసం,నమ్మకం, సంరక్షణ ,కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుంది. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్థాలను తీసుకురావాలని మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలి తెలిపారు.
ఈ సేవ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు డాక్టర్ మొగిలి దేవా ప్రసాద్ మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్ జడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హిట్ లిస్ట్ లో ఉన్నది ఎవరు?

## ప్రకాశం జిల్లాలో ఉండే సిట్టింగ్ ఎమ్మెల్యే లు ఎవరు?

### జిల్లాలో ఎమ్మెల్యే ల్లో ఉత్కంఠ

**ఒంగోలు శుభ తెలంగాణ :**గడప గడపకు మన ప్రభుత్వం పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి కొందరికి టిక్కెట్లు వచ్చే ఎన్నికల్లో ఇచ్చే అవకాశం లేదని,మీరందరూ కూడా నా కుటుంబ సభ్యులు అని,టికెట్ రాని వారికి మరొక పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. ఇందులో ప్రకాశం జిల్లాలో ఎంత మంది కి సిట్టింగ్ ఎమ్మెల్యే లకు స్థానాలు ఉంటాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే కొంత మంది ఎమ్మెల్యే లపై నియోజక వర్గంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కు టికెట్ ఇస్తే చేతులారా టిడిపి నీ గెలిపిచ్చునట్టే అని చెబుతున్నారు. కానీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వద్ద ఉన్న హిట్ లిస్ట్ లో ఎ ఎమ్మెల్యే పేరు ఉందో జిల్లా లో చర్చలు జోరుగా జరుగుతున్నాయి. ఇంతకీ ఆ లిస్ట్ లో ఉన్నది ఎవరు అనే విషయం పై చర్చలు జరుపుతున్న పరిస్తితి. ప్రకాశం జిల్లాలో ఉండే సిట్టింగ్ ఎమ్మెల్యే లు ఎంత మంది కి టిక్కెట్లు ఇస్తారో లేదో ఎంత మంది కి టిక్కెట్లు రావో అనే చర్చ జరుగుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపారు. జిల్లా లో ఎన్ని టిక్కెట్లు



మహిళ లకు ఏ నియోజక వర్గాలు ఇస్తారో చూడాలి. మరి ప్రతి జిల్లాలో అన్ని స్థానాలు వైసీపీ గెలవాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మరి జిల్లా లో ఎన్ని స్థానాలు కైవసం చేసుకుంటారో చూడాలి.

# లోకేష్ గారి పైనా జగన్ కుట్రలు

- టీడీపీని అణగదొక్కడం మీ వల్ల కాదు
- ఎన్నికల తర్వాత మీరు ఇంటికి కాదు.... నేరుగా జైలుకే - ఇంటూరి నాగేశ్వరరావు.
- కందుకూరులో 16వ రోజుకు చేరిన రిలేదీక్షలు

**కందుకూరు శుభ తెలంగాణ :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 16వ రోజు కొనసాగాయి.
నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో దీక్షలకు హాజరయ్యారు.
దీక్షలకు హాజరైన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి రింగ్ రోడ్డు వ్యవహారంలో నారా లోకేష్ గారిని ఇరికించేందుకు జగన్మోహన్ రెడ్డి మరో కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రింగ్ రోడ్డు కోసం అప్పటి ప్రభుత్వం భూసేకరణ చేయలేదని, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, అలాంటప్పుడు అవినీతి ఎలా సాధ్యమవుతుందని నాగేశ్వరరావు ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్ష తప్ప, అక్కడ రవ్వంతైనా అవినీతి జరగలేదన్నారు. కానీ ఇలాంటి అక్రమ కేసులకు లోకేష్ గారు భయపడరని, ఆయనకు ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని నాగేశ్వరావు తెలిపారు. చంద్రబాబు గారికి సంఘీభావంగా ప్రతి కుటుంబం నుంచి రోడ్లపైకి వస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సైకో చేష్టలతో ప్రజలు తల పట్టుకుంటున్నారని, ఇలాంటి మూరు?డ్ని ఇంతవరకు చూడలేదని చెప్పుకుంటున్నారని అన్నారు. పాలనపై దృష్టి పెట్టకుండా, కేవలం ప్రత్యర్థులను వేధించడమే పనిగా పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డికి, రాబోయే ఎన్నికల్లో శిక్ష తప్పదు అన్నారు. ఎన్నికలయ్యాక జగన్ రెడ్డి నేరుగా జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, రుణాలు అందించారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో ఏమి సాధించారని అడిగితే,



సరిగా సమాధానం చెప్పలేని మంత్రులు, తెలుగుదేశం పార్టీ వాళ్ళను విమర్శించడానికి మాత్రం ముందుంటారని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి మొత్తం తానే చేశానని స్థానిక ఎమ్మెల్యేకు గొప్పలు చెప్పుకోవడం బాగా అలవాటైందని నాగేశ్వరరావు విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, బ్రిడ్జిలు, ఇంకా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నది ఆయనకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో మార్పు కచ్చితంగా వస్తుందని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కందుకూరు అన్ని విధాలుగా తీర్చిదిద్దుతామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి గోచిపాతల మోషే, నాయకులు ఉమ్మనేని సుబ్బారావు, రావుల రవి, ముచ్చు వేణు, కన్నా ప్రసాద్, బైరపనేని రమణయ్య, శివరామయ్య, సాదు చెన్నకేశవులు, వేణు, నరాల మాలకొండ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రామచంద్ర రెడ్డి వెంకటేశ్వర్లు, కామినేని ప్రసాద్, ముళ్ళపాటి మహేష్, చుండూరి శీను, మచ్చ మనోహర్, గుమ్మా శివ, దాసరి ప్రమోద గేరా నరేష్, చుంచు శ్రీనివాసులు, బక్కమంతల మాల్యాద్రి, శివకృష్ణ, మార్తాల వెంకటేశ్వర్లు, కోక్కిలిగడ్డ జయరాం, సంకే వెంకటేశ్వర్లు, నాయుడు కోటేశ్వరరావు, గొల్లపోతు వెంకటేష్ మాకా ప్రసాద్, వేయ్యాల మహేష్, అప్పడి ప్రసాద్, ముప్పవరపు వేణు, మహిళా నాయకులు నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, కల్లూరి శైలజ, ద్రాక్షాయిని, అశ్విని, రసూల్ బి, ఎస్తేరమ్మ, లక్ష్మీదేవి, మానస మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా తరలివచ్చిన వాల్మీకి సామాజిక వర్గం



**శుభ తెలంగాణ :**బాబు తో నేను బాబు గారికి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటూ యర్రగొండపాలెం నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ వాల్మీకి సామాజిక వర్గ సోదరులు అధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా గౌతమ్ రాజు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో సాక్షిలో పూర్తిగా అవాస్తవాలు ప్రచురిస్తున్నారని, కానీ జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో ఎన్ని కేంద్రాలలో శిక్షణ ఇచ్చారు, ఎంతమంది దాని ఆధారంగా ఉద్యోగాలు సంపాదించారు అన్న విషయాలపై పూర్తిస్థాయి విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. కానీ వైసీపీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా, కొందరు అధికారులను గుప్పిట్లో పెట్టుకుని, చంద్రబాబు నాయుడు గారిని కేసులో ఇరికించిందని అన్నారు. ఈరోజు అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి చంద్రబాబు గారి అరెస్టు పట్ల తీవ్రంగా నిరసన తెలుపుతున్నారని, బాబు గారు తప్పు చేయలేదని దానికి అదే పెద్ద నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, యర్రగొండపాలెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ మరియు జనసేన పార్టీ నాయకులు, సీపీఐ నాయకులు, ఇతర పార్టీ నాయకులు, మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు నిరసన లో పాల్గొన్నారు.

# మీలాదున్ నబిఇస్లాం మార్గదర్శి మహమ్మద్ ప్రవక్తజన్మదిన వేడుకలు

**యర్రగొండపాలెం పట్టణ ముస్లిం యూత్ సొసైటీ**





**శుభ తెలంగాణ :** యర్రగొండపాలెం పట్టణం ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ మహిళలకు బ్రెడ్లు బిస్కెట్లు మరియు యర్రగొండపాలెం పట్టణం కొలుకుల రోడ్డులోని పున్నయ్య మిల్లు దగ్గర నివాసం ఉంటున్న వికలాంగ నిరుపేద ముస్లిం మహిళకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందిడాక్టర్. శ్రీనివాసరావు మాట్లాడుతూమహమ్మద్ ప్రవక్త పుట్టినరోజుసందర్భంగా ముస్లిం యూత్ సొసైటీ తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని అన్నారు
అందరూ సేవాగుణం కలిగి ప్రవక్త మహమ్మద్ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఇస్లాం మత మార్గదర్శి ప్రవక్తలలో చివరి ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త శాంతి మార్గంలో మానవాళి మనుగడ సాగాలని మన తోటి వారితో దయాగుణంతో ఉండాలని మానవ సేవే మాదవ సేవగా భావించి ప్రవక్త ఆదేశాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలోడాక్టర్. శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, షేక్ చోటు, షేక్ షరీఫ్, షేక్ షరీఫ్ (టీవీ), షేక్ బాషా, షేక్ నాగూర్ వలి షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపు

## మండల ప్రవాస యోజన సమావేశంలో తీగల సత్యవతి



**శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ మండల ప్రవాస యోజనలో భాగంగా గురువారం ఒంగోలు నగర అధ్యక్షులు డబ్బుకొట్టు మనోజ్ ఆధ్వర్యంలో చంద్రయ్య నగర్ లో జరిగిన సమావేశమునకు మండల ఇన్చార్జి, బిజేపి జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.
ఈ సందర్భముగా సత్యవతి స్థానిక రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులతో మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలకు పార్టీ సమాయత్తం కావలసిన తీరును, కార్యకర్తలకు తెలుపవలసిన విధివిధానాలపై చర్చించారు. పలువురి సూచనలను స్వీకరించారు. ముఖ్యంగా మండలంలోని శక్తి కేంద్రాలను, బూత్ కమిటీలను, ఓటర్ లిస్టుల వెరిఫికేషన్ తదితర అంశాలపై నాయకులను అనుసరించిన విధానాలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నిల నెపధ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల అధ్యక్షులు కి తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఖలీఫాతుల్లా భాష, రాష్ట్ర మహిళా నాయకురాలు మీనా కుమారి, జిల్లా నాయకులు కంభంపాటి ఆంజనేయులు, యువమోర్చా నాయకులు సింగోతు రాజేష్ వర్మ, జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య ఇక సెలవయ్య....

## అత్యధిక వేలంపాటలో లడ్డు దక్కించుకున్న ఎడ్ల సందీప్ రెడ్డి

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున వినాయక నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పలువురు పోటీపడ్డప్పటికీ 40,000 రూపాయలకు ఎడ్ల సందీప్ రెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న విఘ్ననాధుని లడ్డును తీసుకోవడం ఆనందంగా ఉందని ఎడ్ల సందీప్ రెడ్డి తెలియజేశారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆటపాటలతో గణనాథున్ని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ దేవేందర్, వడ్డేమాన్ సుందరయ్య, మారబోయిన సతీష్, వడ్లకొండ మహేష్, వడ్డేమాన్ అశోక్, రాచమల్ల భాస్కర్, వడ్డేమాన్ గణేష్, మారబోయిన ప్రశాంత్, వాకిటి



సాయికుమార్, రాచమల్ల నరేష్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల



**శుభ తెలంగాణ :** వలిగొండ పరిధిలోని వలిగొండ మండలం చిత్తాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి గురువారం రోజున భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డినీ హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కలసి చిత్తాపురం గ్రామానికి పాల సంఘం భవనం మంజూరు చేయవలసిందిగా కోరడమైనది వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ కందాడిశ్రీనివాస్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లభోలు నరసింహ , రాచమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి డిసిసి వైస్ ప్రెసిడెంట్ గా వాకిటి అనంతరెడ్డి నియామకం



**శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ గా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వాకిటి అనంతరెడ్డి నియమితులయ్యారు. భువనగిరి ఎంపి, తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి నియామక పత్రాన్ని జారీ చేశారు. నియామక పత్రాన్ని కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కందాల రామకృష్ణారెడ్డి , కిసాన్ సెల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరైన టీకా మోతాదు తో రేబీస్ నుండి సంపూర్ణ రక్షణ ప్రపంచ రేబీస్ డే



**ఒంగోలు శుభ తెలంగాణ :** గురువారిం ప్రపంచ రాబిస్ డే సందర్భముగా ప్రభుత్వ వైద్యశాల రిమ్స్ స్టాఫ్ నర్స్ చాపల ఇందిర మరియు జయ శ్రీ మాట్లాడుతూ... కుక్క కాటు వల్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుచూ... పెంపుడు కుక్క అయినా వ్యాక్సినేషన్ చేసిన కుక్క అయినా కరిచినపుడు వెంటనే ప్రజల అప్రమత్తమై తగిన టీకా తీసుకోవాలని తెలిపారు.

కుక్క యొక్క లాలాజలం ఒంటిమీద పడ్డ సరైన టీకా వేయించుకోవాలని తెలిపారు.

ప్రజలు అందరూ గుర్తుంచుకోవాలిసినది మరో ముఖ్యమైన విషయం పిచ్చికుక్క కరిస్తే ఆ వ్యక్తి మాత్రమే ట్రీట్మెంట్ తీసుకుంటారు. కానీ ఆ కుక్క యొక్క రక్తం ఎంత మంది ఒంటి పై ఉంటే వారందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు.

రిమ్స్ వైద్యశాలకు ప్రతిరోజు పదుల సంఖ్యలో కుక్క కాటుకు గురైన బాధితులు వస్తున్నారని వారందరికీ యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ చేయడం జరుగుతూ ఉండదని, సరియైన సమయానికి సరి అయిన మోతాదు టీకా తీసుకోవడం వలన 100 శాతం రేబీస్ నుండి రక్షణ లభిస్తుందని వారు తెలిపారు.

### బిటీష్ గుండెల్లో నిదురించిన వ్యక్తి భగత్ సింగ్...

**ఘనంగా షాహిద్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు...**

**శుభ తెలంగాణ :** అఖిల భారత యువజన సంఘం హయత్ నగర్ మండల కౌన్సిల్ అధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా మన్సూరాబాదు డివిజన్ వేంకటేశ్వర కాలనీలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏనమల్ల శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, ఎఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పోలోజు లక్ష్మణ చారి హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూనుగు మిసాల వయస్సులోనే దేశభక్తి బావాలతో పరాయి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణతో బ్రిటీష్ గుండెల్లో నిదురించిన వ్యక్తి భగత్ సింగ్ నేడు భారత దేశం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది ఒకే మతం వారు ఇంకో మతంపై కక్ష సాధింపు చర్యలకు ఉసికోల్పుతున్న నేటి రాజకీయ పార్టీలు కులాల వారిగా మతాల వారిగా విభజించి రాజకీయ లబ్ధి పొందేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని దీనిని నేటి యువత ఎదుర్కోకపోతే భారత దేశ ప్రజలు మరో స్వాతంత్ర్య ఉద్యమానికి నాంది పలకాల్సిన అవశ్యకత వస్తుందన్నారు. పల్లెల్లో రైతులు, పరిశ్రమలలో కార్మికులు శ్రమ దోపిడి లేని రోజే సమసమాజం స్థాపన జరుగుతుందని ఇంకిలాబ్ జిందాబాద్ అనే నినాదంతో మతోన్మాద కులోన్మాద శక్తులను నివారించటానికి నేటి యువత భగత్ సింగ్ లా మారాలని నేటి సమాజానికి భగత్ సింగ్ లే కావాలని వారి ఆశయాలను కోనసాగించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహయ కార్యదర్శి రమావత్ సక్రు, ఎఐవైఎఫ్ హయత్ నగర్ మండల కార్యదర్శి కొత్తూరు దేవేందర్, మండల కోశాధికారి మర్రి శోభన్, మండల నాయకులు కే. నాగరాజు, ఏస్. వీరన్న, జి. రాములు, సైదులు, మురళి, అనిల్ ఉపేందర్, శేఖర్, జి. లక్ష్మణ్, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రాంనగర్ అభ్యుదయత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి పదవరోజు పూజా కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు బోడిగే బాలకృష్ణ, తాడూరు పరమేష్, సుల్తాన్ రాజు, బాబా షరీఫ్, ఢిల్లీ మాధవరెడ్డి, గొడుగు



మల్లేష్ ,చెవ్వగొని వెంకటేష్ గౌడ్ కవిత దంపతులు, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు..!

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..**

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** దేశ భవిష్యత్తు అంతా యువకులదని రాజకీయంలో యువత పాత్ర ఉండాలని భగత్ సింగ్ స్ఫూర్తితో యువత మెలగాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్టు మండల పార్టీ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలలో పాల్గొని భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా దేశ యువత చెడువ్యసనలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉందని ఎందరో నాయకులు, దేశ భక్తులు ప్రాణాలు పణంగాపెట్టి, జైలు జీవితం అనుభవించి, ఉరి కొయ్యలు ముద్దాడిన చరిత్ర



ఉందని అలాంటి గొప్ప నాయకుడు భగత్ సింగ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, వేణుగోపాల్ చారీ, నవనీత, అరుణ, పుల్లయ్య, సైదులు, సుజాత, దేవమ్మ, నారాయణ రెడ్డి, యాదగిరి, మధు, వినోద్, వీరేష్ తదితరులు హాజరయ్యారు.

## మహిళా హక్కులకై జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



**శుభ తెలంగాణ :** సెప్టెంబర్ 30 వ తేదీ జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఆధ్వర్యంలో జరిగే జీప్ జాతాను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవనంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారం వచ్చినాక మహిళల హక్కులను కాలరాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులు స్త్రీల మనుగడని సవాలు చేస్తున్నాయి అని అన్నారు. సాధించుకున్న హక్కులపై దాడి జరుగుతుందని, మహిళలను, దేశాన్ని రక్షించుకుందామని అన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లు 9ఏళ్లు గడిచిన తీసుకురానీ బిజెపి పదవి కాలం ముగింపు దశలో హడావుడిగా ఈ బిల్లు పార్లమెంటులో పెట్టి నియోజకవర్గాల పునర్విభజన జనగణన తర్వాత అమలు చేస్తాను చెప్పడం మహిళలను మభ్యపెట్టి, మోసగించడమే అని అన్నారు. బిల్లు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు . పెంచిన గ్యాస్ ధరలు, తగ్గించాలని రాజ్యాంగం మౌలిక స్వభావాన్ని కాపాడుకోవాలని బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఈ జీపు జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి దోనూరు నిర్మల, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దొడ్డి అండాలు,ఎండీ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ లడ్డు దక్కించుకున్న: కొత్త చంద్రశేఖర్ రెడ్డి..



**శుభ తెలంగాణ :** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గాయత్రి హిల్స్ కాలనీలోని గాయత్రి హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర వేడుకలు బుధవారం నాడు నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు వేలం పాటలో హెూరా హెూరీగా సాగిన కొత్త చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి మధ్యలో జరిగిన వేలంపాటలో చివరికి చంద్రశేఖర్ రెడ్డి 1,00,116/- రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా వినాయకుని ప్రతిష్టించారు. వినాయకుడు నిమజ్జనం కార్యక్రమంతో కనుల పండగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, పిల్లలు, పెద్దలు కోలాటాలు, పాటలతో వినాయకుని శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హిందూ ధర్మాన్ని సాంప్రదాయాన్ని ఆధ్యాత్మి నేటి తరాలకు అందించాలని దృఢ సంకల్పంతో వినాయకుని ప్రతిష్టించామని తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు, పెద్దలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com